అర్థమయ్యేలా మెనూ ఉండాలి

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భుక్యా జ్యోతి

పాఠశాలలో వంటగదిని పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ సభ్యులు

కొణిజర్ల, నవంబర్ 20: సంక్షేమ వసతి గృహాల్లో చిన్నారులకు అవగతమయ్యేలా ఆహార మెనూ చాట్ ఉండాలని రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి అన్నారు. మండలంలోని బస్వాపురం ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల, తనికెళ్లలోని జ్యోతిరావుపూలే పాఠశాల, కొణిజర్లలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, కొణిజర్లలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిని వారు సందర్శించారు. వసతి గృహాల్లో వంటగదిని, సరుకుల నిల్వను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కొణిజర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపీ వివరాలు తెలుసుకున్నారు. సివిల్‌సప్లై డీఎస్‌వో చందన్‌కుమార్, డీఎం గంటా శ్రీలత, సివిల్ సప్లై డీటీ విజయ్‌బాబు, ఎంపీడీవో రోజారాణి, డీటీ రాము, అశోక్ పాల్గొన్నారు.

ఆహార భద్రతకు భంగం కలిగితే సహించేది లేదు

వైరాటౌన్, నవంబర్ 20: ఆహార భద్రతకు భంగం కలిగితే సహించేది లేదని ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ ఆనంద్ అన్నారు. బుధవారం వైరాలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌ను రాష్ట్ర స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్స్ ఆనంద్, బి.జ్యోతి జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చిన వారు లోపల నిల్వ ఉన్న బియ్యం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ ఆనంద్ మాట్లాడుతూ.. ఆహార భద్రత చట్టం 2013 జిల్లాలో అమలు ఏ విధంగా జరుగుతుంది అనే దానిపై రెండు రోజుల పర్యటనకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత, చందన్‌కుమార్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వే వేగవంతం చేయాలి

ముదిగొండ : సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో

ముదిగొండ, నవంబర్ 20: కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు అన్నారు. బుధవారం మండలంలో జరుగుతున్న కుటుంబ సర్వే, ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుటుంబ సర్వే నత్తనడకన సాగుతుందని, వారం రోజుల్లో సర్వేను పూర్తి చేయాలన్నారు. పత్తి కొనుగోలు పారదర్శంగా జరగాలని, తూకం, తేమశాతంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనీత ఎల్జెబిత్, ఆర్ఐ ప్రసన్నకుమార్, వహీద తదితరులు ఉన్నారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

వైరారూరల్, నవంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను సిబ్బంది వేగవంతంగా పూర్తి చేయాలని డీఎల్‌పీవో రాంబాబు ఆదేశించారు. మండలంలోని రెబ్బవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాష్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వడ్డనపు వెంకటేశ్వర్లు**, S/O. **నరసింహారావు, వయస్సు** : 84 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 4-64, కొండకొడిమ గ్రామము, వైరా మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, కొండకొడిమ గ్రామంచాయితీలో చేరిన కొండకొడిమ గ్రామ రెవిన్యూలో చేరిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 241-00లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 201-50లు. అందుగల ఇ.నెం. 4-17గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 260-00లు మరియు ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 400-00లు. అట్టి గృహము యొక్క వయస్సు 15 సం॥లు, వార్షిక అద్దె రూ. 36,000/-లు, అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు మరియు గ్రామ పంచాయితీ వారి నీటిపంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. : 3348/2024** గల గృహసహిత నివేసన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గడుపల్లి రామారావు గారి గృహము, **దక్షిణము** : వడ్డనపు గోవిందరావు & శ్రీనివాసరావు గార్ల గృహములు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మండలస్థాయిలో శ్రీభాస్కర విద్యార్థుల ప్రతిభ

ఎర్రుపాలెం, నవంబర్ 20: జిల్లా గ్రంథాలయ సంస్థ ఎర్రుపాలెం శాఖ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎర్రుపాలెం మండలస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, సామర్థ్య పోటీల్లో మీనవోలు శ్రీభాస్కర మెమోరియల్ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఐ.మురళీమోహన్, జమలాపురపు గోపాలకృష్ణరావు, సురేందర్‌రెడ్డి, రాజు, భాస్కర్ బీ.వెంకటేశ్వరరావు, యోగానంద, బుచ్చిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పిలుపు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు నాగరాజు, జడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజు

ఖమ్మం, నవంబర్ 20 : లగచర్ల రైతులకు సంఘీభావంగా ఖమ్మం నగరంలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొవ్వొత్తుల ర్యాలీలో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొంటారని, దీంతోపాటు శుక్రవారం ఖమ్మం మార్కెట్‌ను సందర్శించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గురు, శుక్రవారాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పర్యటనలో నగర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 22న చింతకాని మండల పర్యటన ఉంటుందని తెలిపారు. కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, కర్నాటి కృష్ణ, నాగండ్ల కోటేశ్వరరావు, మక్బుల్, శీలంశెట్టి వీరభద్రం, కూరాకుల వలరాజు, బిక్కసాని జస్వంత్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్, దనాల శ్రీకాంత్, రుద్రగాని ఉపేందర్, మోతారపు సుధాకర్, మాటేటి నాగేశ్వరరావు, ప్రసన్నకృష్ణ, మెంతుల శ్రీశైలం, వీరునాయక్, గుత్తా రవి, తిరుమలరావు, మేకల సుగుణారావు, పల్లా రాజశేఖర్, పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, రామకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్ 20: గిరిజనులకు సంఘీభావంగా జిల్లా కేంద్రంలో మయూరి సెంటర్ నుంచి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ప్రదర్శనను జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు పిలుపునిచ్చారు. శాంతినగర్‌లో పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి అధ్యక్షతన జరిగిన జరగబోయే ర్యాలీకి మంత్రి హరీష్‌రావు హాజరుకానున్నారని తెలిపారు.

ఖమ్మం రూరల్, నవంబర్ 20: జిల్లా కేంద్రంలో గురువారం లగచర్ల బాధితులకు సంఘీభావంగా జరిగే కొవ్వొత్తుల ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బారీగా తరలిరావాలని మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

మధిర, నవంబర్ 20: నియోజకవర్గంలో ఈ నెల 22న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు బుధవారం పిలుపునిచ్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో హరీష్‌రావు పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతు కుటుంబాలను పరామర్శించి ఇటీవల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యపై అక్రమ కేసు పెట్టి జైలుకు తరలించిన నేపథ్యంలో వారిని పరామర్శించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

కారేపల్లి, నవంబర్ 20: ఖమ్మం పట్టణంలో గురువారం లగచర్ల రైతులకు సంఘీభావంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా యువజన సంఘం నాయకుడు ముత్యాల వెంకటప్పారావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లింగంబంజరలో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఈర్యాలీకి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీకి తరలిరావాలని కోరారు.

'పది' విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

ఎర్రుపాలెం, నవంబర్ 20: మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని ఉన్నత పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు బుధవారం పరిశీలించారు. పాఠశాలలో శానిటేషన్, రికార్డులను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ బోర్డు పరీక్షలపై ఎటువంటి ఆందోళన వద్దంటూ మోటివేట్ చేశారు. అనంతరం మండలంలోని భీమవరం పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ సైదులు మరణించడంతో అతని కుటుంబానికి జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, అతని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఎస్‌బీఐటీలో 'యూత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం' ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 20: నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలలో 'హనీవెల్ యూత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం'ను బుధవారం ప్రారంభినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై 15 రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జీ.ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో తనిఖీలు

రైతులతో మాట్లాడుతున్న డీఏవో పుల్లయ్య

తిరుమలాయపాలెం, నవంబర్ 20: మండలంలోని గోల్‌తండా సమీపంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేక అధికారి డి.పుల్లయ్య అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పత్తి కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరిగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బీరోలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. బీరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలకు దరఖాస్తులు: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 20: డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్3లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉపాధి అవకాశాలపై ఇంటర్ విద్యార్థులకు అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 20: 'ఉపాధి అవకాశాలు' అనే అంశంపై నగరంలోని ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధి కల్పనాధికారి ఎన్.మాధవి హాజరై.. ఇంటర్ తర్వాత లభించే అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాటన్ మిల్లులో వలస కార్మికుడు దుర్మరణం

తిరుమలాయపాలెం, నవంబర్ 20: మండలంలోని గోల్‌తండా సమీపంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో బుధవారం ఓ వలస కార్మికుడు మృతిచెందాడు. ఎస్ఐ.జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ఓ వలస కార్మికుడు మాదవన్ సత్యజీ(20) కొంతకాలంగా భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అతడు తెల్లవారుజామున మిల్లు లోపల ఆరబోసిన పత్తిపై పడుకున్నాడు. అదే సమయంలో మిల్లులో డోజర్‌తో పోగుచేసే క్రమంలో ఆపరేటర్ పత్తిపై నిద్రిస్తున్న కూలీపై పోయడంతో ఊపిరాడక మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డోజర్ ఆపరేటర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కట్ట వెంకటేశ్వర్లుకు పరామర్శ

మధిర, నవంబర్ 20: చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ వాసి కట్ట వెంకటేశ్వర్లు అనారోగ్యానికి గురికావడంతో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ బుధవారం రాత్రి ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కూరపాటి సునీల్‌కుమార్, గుండ్ల రాంబాబు, చిర్ర ఉపేందర్, పగిడిపల్లి రవీందర్, రాజేష్, కొండ గోపి, గోపి, కొమ్ము కృష్ణ పాల్గొన్నారు.

రాజసాయిమందిరంలో సిల్వర్‌జూబ్లీ వేడుకలు

పెనుబల్లి, నవంబర్ 20: మండలంలోని వీ.ఎం.బంజరలో ఉన్న శ్రీరాజసాయిమందిరంలో గురువారం నుంచి సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జెన్నారెడ్డి విజయనరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

మధిర, నవంబర్ 20: రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి చొరవతో రాష్ట్ర మంత్రి తుమ్మల కృషితో మంజూరైన రూ.44 వేలు విలువ గల సీఎం సహాయనిధి చెక్కుకు కొండలరాణికి మధిర రేణుకచౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చేతుల మీదుగా అందించారు.

నేడు జన విజ్ఞానవేదిక టాలెంట్‌టెస్టు

మధిర, నవంబర్ 20: మధిరలోని సీపీఎస్ జీహెచ్ఎస్‌నందు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్టెస్టు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞానవేదిక మధిర మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనిశెట్టి భాస్కర్‌రావు, ఎ.రవి బుధవారం తెలిపారు. ఇప్పటికే పాఠశాల స్థాయిలో టాలెంట్ టెస్టు నిర్వహించామని, మండల స్థాయి టాలెంట్‌టెస్టు అనంతరం జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

కొర్రీలు పెట్టకుండా ధాన్యం కొనాలి

వైరాటౌన్, నవంబర్ 20: పంట కొనుగోలులో ప్రభుత్వం కొర్రీలు పెట్టకుండా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాలో నగదు వేయాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం వైరా మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు.

పాఠశాలకు ఆట వస్తువుల వితరణ

వేంసూరు, నవంబర్ 20: సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10 వేలు విలువైన ఆట వస్తువులను బుధవారం వితరణగా అందజేశారు. నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ మదన్‌మోహన్, గ్లోబల్ ఎక్స్‌టెన్షన్ టీం చైర్మన్ గండ్ర సోమిరెడ్డి, మాజీ జిల్లా గవర్నర్ దారా కృష్ణారావు, రీజినల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జంగా సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలి

వేంసూరు, నవంబర్ 20: రాష్ట్రంలో లక్షలాది మంది ఒంటరి, వితంతు మహిళలకు పెంచిన పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఏపూరి లతాదేవి డిమాండ్ చేశారు. వేంసూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాటి నిర్మల, దండు ఆదినారాయణ మాణిక్యం పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

వైరాటౌన్, నవంబర్ 20: విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా యూపీఎస్ స్కూల్, రెబ్బవరం జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో రూ.20వేలు విలువైన స్పోర్ట్స్ కిట్లను జిల్లా యువత సాధికారత ట్రైనింగ్ క్లాసుల చైర్మన్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ మదన్‌మోహన్ రేపాల ఆర్థిక సహాయంతో అందజేశారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

సత్తుపల్లిటౌన్, నవంబర్ 20: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యవకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన మండల పరిధిలోని బేతుపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఇమ్రాన్ బేతుపల్లి గ్రామానికి చెందిన నందిని అనే యువతిని ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నాడు. తర్వాత ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరగుతుండడంతో నందిని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఇమ్రాన్ బేతుపల్లి వెళ్లి తన భార్యను పంపాలంటూ బెదిరిస్తూ బ్లేడ్‌తో గొంతుపై కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

శివాలయం ఆదాయం రూ.3.59లక్షలు

కూసుమంచి, నవంబర్ 20: కూసుమంచిలోని శివాలయం కార్తీక మాసం సందర్భంగా ఆదాయం రూ. 3,59,190 వచ్చింది. హుండా ఆదాయం రూ.1,228,540, అర్చనకు రూ.21,000, అభిషేకం రూ,25,250. గర్భాలయ అభిషేకాలు రూ.77,400, కట్న కానుకలు రూ.1,07,00 వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రదీప్ రెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మహా పడిపూజలో సండ్ర

మహాపడిపూజలో మాలధారులతో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి, నవంబర్ 20: పట్టణ శివారులోని హరిహరాత్మక అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మశ్రీ ఎస్.చంద్రమౌళి గురుస్వామి ఆశీస్సులతో ఆయన కుమారుడు బ్రహ్మశ్రీచంద్రమౌళి వెంకటేష్‌శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాపడిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై పూజల్లో పాల్గొన్నారు. దోసపాటి అమర్‌లింగేశ్వరరావు, ద్రోణంరాజు మల్లికార్జున్‌శర్మ, మెకానిక్ శ్రీను స్వామి, పాలిశెట్టి శివకుమార్, కూసంపూడి నరసింహారావు, వల్లభనేని పవన్ పాల్గొన్నారు.

జైళ్లశాఖ ఆధ్వర్యంలో రీట్రీట్-2024

మాట్లాడుతున్న జైళ్లశాఖ డీఐజీ ఎం సంపత్

ఖమ్మం రూరల్, నవంబర్ 20: నగరంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జైళ్లశాఖ వరంగల్ రేంజ్ సిబ్బందికి రీట్రీట్-2024 కార్యక్రమం జిల్లా జైల్ పర్యవేక్షణ అధికారి ఎం శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జైళ్లశాఖ వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి రీట్రీట్ కార్యక్రమాలు సిబ్బందిలో కొత్త ఉత్సహాన్ని నింపుతాయన్నారు. అలాగే సిబ్బందికి ఉన్న నేరుగా వారితో చర్చించి వాటిని తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తారని, కారాగారాలు ఒకప్పటిలా కాకుండా నేర ప్రవృత్తికి కలిగిన ముద్దాయిలను సమాజానికి ఉపయోగకరమైన మనుషులుగా మార్చే ఆశ్రమాలుగా మారారయన్నారు. కార్యక్రమంలో జైళ్లశాఖ అధికారులు టీ కళాసాగర్, జీ విజయ్, జీ వెంకటేశ్వర్లు, సక్కనాయక్, జీ లక్ష్మీనారాయణతో పాటు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోగా ట్రైనీ కలెక్టర్

కూసుమంచి, నవంబర్ 20: శిక్షణలో ఉన్న కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ మూడు వారాల పాటు కూసుమంచి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించారు. ట్రైనింగ్‌లో భాగంగా ఎంపీడీవోగా విధులు నిర్వహించనున్నారు. ట్రైనీ కలెక్టర్‌కు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. రామచందర్‌రావు, అప్పారావు, సత్యవర్ధన్ రాజు పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో సీఆర్టీ ట్రైనింగ్ షురూ

ఖమ్మం రూరల్, నవంబర్ 20: మండలంలోని పొన్నెకల్ గ్రామ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సీఆర్టీ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. తొలిరోజు ఆరంభ సమావేశానికి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, సాయిగీతిక, టెక్నికల్ హెడ్ నవీన్‌కకుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలకు సంబంధించి శిక్షణ ఇప్పించడం మా బాధ్యత అన్నారు. అందులో భాగంగానే నేటి నుంచి పది రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీకృష్ణ.. డాక్టర్ సుదర్శన్, రాజేష్, వైశాలి, ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు స్థలం అప్పగింత

ఎర్రుపాలెం, నవంబర్ 20: మండల కేంద్రంలోని సర్వే నెం 20లో 3 ఎకరాల ప్రభుత్వ భూమిని 30 పడకల హాస్పిటల్ ఏర్పాటు కోసం డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్‌కు తహసీల్దార్ ఎం.ఉషాశారద బుధవారం అప్పగించారు. ఆర్ఐలు రవికుమార్, రాజశేఖర్, సర్వేయర్ రాజశేకర్, మధిర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్, ఎక్సైజ్ మధ్య పంచాయితీ

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు క్లియరెన్స్‌కు అంగీకరించిన కమిషనర్

వైరాటౌన్, నవంబర్ 20: రెండు శా